## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 357 గురువారం, మార్చి 21, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2




## తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

హైదరాబాద్: తెలంగాణ ఇన్‌ఛార్జి గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌లో హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర సీఎస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం.. ఇంఛార్జి గవర్నర్ రాధాకృష్ణన్తో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పరిస్థితులు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాల పై రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జారండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్, తెలంగాణకు ఇన్‌ఛార్జి గవర్నర్‌గా, అలాగే పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. తమిళనాడు బీజేపీలో రాధాకృష్ణన్ సీనియర్ నేత. గతంలో బీజేపీకి ఆ రాష్ట్ర చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా, పలు కీలక పదవులను నిర్వహించారాయన. రెండుసార్లు లోక్‌సభకు కొయంబత్తూరు నుంచి ప్రాతినిధ్యం వహించారు.

## ప్రణీత్‌రావు పిటిషన్..
# తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్: ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ప్రణీత్ రావు పిటిషన్‌పై వాదనలు ముగిసిన అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. అయితే హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ హాజరయ్యారు. హైకోర్టులో ప్రణీత్ రావు తరపు న్యాయవాది గంద్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. 'ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రణీత్ రావును అక్రమంగా అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు వాస్తవ అంశాలను పరిగణలోకి తీసుకోకుండా పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 వరకు విచారిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగాలి. కానీ అలా జరగడం లేదు. ప్రణీత్ రావుకు ప్రతి రోజు మెడికల్ చెక్‌అప్ చేయించాలి. కస్టడీలో దర్యాప్తు విషయాలు మీడియాకు చెపుతున్నారు.కస్టడీ ఇప్పటికే నాలుగు రోజులు అయ్యింది. పోలీస్ స్టేషన్‌లో నిద్ర పోవడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు'అని న్యాయవాది గం?ద్ర మోహన్‌రావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. '24 గంటలు ప్రణీత్ రావు ను పోలీస్ కస్టడీ లోకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. పోలీస్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మీడియా కు ఎలాంటి లీకులు ఇవ్వడం లేదు. ప్రణీత్ రావు అరెస్ట్ 13 మార్చిన మాత్రమే డీసీపీ ప్రెస్‌నోట్ ఇచ్చాడు. పోలీస్ అధికారులు మీడియాకు లీకులు ఇస్తారని చెప్పడం సరైంది కాదు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఈ కేసులో ఐవో అధికారిగా ఉన్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేస్తున్నాం. అడిషనల్ ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అడిషనల్ ఎస్పీ రమేష్ ఎక్కడ కూడా ఈ కేసులో జోక్యం చేసుకోలేదు. ప్రణీత్



రావు బంధువులు అనుదీప్ అతని కౌన్సిల్ వాసుదేవన్ రోజు కలుస్తున్నారు. ఇంకా మూడు రోజులు ప్రణీత్ రావు పోలీస్ కస్టడీ ఉంది. దర్యాప్తు దశలో ఉన్న కేసులో ఇప్పుడు పిటిషన్ వేయ్యడం కరెక్ట్ కాదు. ప్రణీత్ రావు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలి'అని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసినట్లు పేర్కొంది. ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు.. కస్టడీ విషయంలో సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పాటించడం లేదని.. కస్టడీ ముగిసిన వెంటనే జైలుకు తరలించేలా ఆదేశాలివ్వాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. అలాగే.. తనకు సరైన సదుపాయాలు కల్పించడం లేదంటూ పిటిషన్‌లో ఆరోపించారు.

## లిక్కర్ కేసులో బోయినపల్లి అభిషేక్‌కు బెయిల్

ఢిల్లీ: లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బోయినపల్లి అభిషేక్ రావుకు స్వల్ప ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం అభిషేక్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అభిషేక్ భార్య అనారోగ్యంతో ఉందన్న కారణంగా ఐదు వారాల బెయిల్‌ను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. అభిషేక్‌ను హైదరాబాద్‌కు వెళ్లేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు.. పాస్‌పోర్టును సరెండర్ చేయాలని..



ఆయన ఫోన్ నెంబర్ ఈడీ అధికారులకు ఇవ్వాలని, అలాగే ఆయన భార్యకు హైదరాబాద్‌లోనే చికిత్స అందించాలని షరతులు విధించింది. అలాగే మిగిలిన బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంటుందని తెలిపింది. ఈ సందర్భంగా.. ట్రయల్ కోర్టు విచారణపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈడీ కేసుల్లో ట్రయల్స్ జాప్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్రయల్స్ జాప్యం జరిగితే నిందితులు నెలల తరబడి జైల్లోనే ఉండాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ స్కామ్‌లో 2022 అక్టోబర్‌లో అభిషేక్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



## లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే సీపీఎం.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు దూరంగా ఉన్న సీపీఎం.. లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్లాని నిర్ణయించుకుంది. బుధవారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్‌ను ప్రకటించిన సీపీఎం మిగతా స్థానాలకు త్వరలోనే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపింది.



## సీపీఐ నారాయణకు ప్రమాదం

హైదరాబాద్: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రమాదానికి గురయ్యారు. ఈ నెల 16వ తేదీన ఓ వివాహ వేడుకకు హాజరైన ఆయన వేదిక ఎక్కబోతుండగా.. జారిపడ్డారు. ఆ తర్వాత అదేం పట్టించుకోకుండా మాములుగానే తన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తర్వాత నొప్పి ఎక్కువ కావడంతో ఆయన వైద్యుల్ని సంప్రదించడంతో ఆయన గాయపడినట్లు తేలింది. నారాయణకు రిబ్ ఎముక విరిగిందని.. రెండు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది.

# వైఎస్సార్‌సీపీలో చేరిన వంగవీటి నరేంద్ర

తాడేపల్లి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాధా-రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, రాధా-రంగా మిత్రమండలి సభ్యులు షేక్ బాబు, ఇమ్రాన్ రజా, పి.నరేంద్ర, నాగశ్రీనివాస్ పాల్గొన్నారు.

**రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ వెళ్లడం ఏంటి?**

పార్టీలో చేరిన అనంతరం వంగవీటి నరేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు అనైతికమంటూ మండిపడ్డారు. కూటమి ఏర్పడింది ప్రజలు కోసం కాదు.. వారి స్వార్థం కోసం. ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ఏనాడూ ఆలోచించలేదు. రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ వెళ్లడం ఏంటి?. పవన్ వెంట కాపులెవరూ ఉండరు" అంటూ వంగవీటి నరేంద్ర తేల్చిచెప్పారు.




# జయప్రకాశ్ నారాయణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: చంద్రబాబు


**ఏపీలో ఎన్డీయే కూటమికి మద్దతు పలికిన జేపీ**

**హర్షం వ్యక్తం చేసిన చంద్రబాబు**

**ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వెల్లడి**

**భావసారూప్యత ఉన్నవారందరూ కలిసి రావాలని విజ్ఞప్తి**

ఏపీ ఎన్నికల్లో తాము టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు పలుకుతున్నామని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ ప్రకటించడం తెలిసిందే. దీనిపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్పందించారు. ప్రగతిశీల, ప్రజాస్వామ్య ఆంధ్రప్రదేశ్ కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వాలన్న జయప్రకాశ్ నారాయణ గారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ఏపీలో ప్రజాస్వామ్యం తీవ్రమైన ముప్పు ఎదుర్కొంటోందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి భావసారూప్యత కలిగిన అందరు వ్యక్తులు, సంస్థలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.







## పశు వైద్య విశ్వవిద్యాలయం
## ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకం శిబిరాలు

ఎల్కతుర్తి మార్చి 20 జన సముద్రం (న్యూస్,)ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం), వికాస తరంగిణి ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్పూర్, చింతలపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 400 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు సుభాష్ రెడ్డి, పశు వైద్య కళాశాల అధ్యాపక బృందం సభ్యులు ఉషారాణి, సురేషు, విజయలక్ష్మి, ఆనంద్, అమృత్ , సంపత్ వంశీకృష్ణ, శ్రీను, రమ్య, విజయ భాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రమేష్, తేజ, పశు వైద్యాధికారులు దీపిక, రాజేష్ , సిబ్బంది వనజారాణి, వేణుగోపాల్, కనకయ్య, ఉమా, 39 మంది యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## వృక్షశాస్త్ర & జంతు శాస్త్ర
## సంయుక్త సందర్శనార్థం విద్యార్థుల క్షేత్ర పర్యటన



జన సముద్రం మార్చి 20 స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులు బుధవారం వృక్షశాస్త్ర మరియు జంతు శాస్త్ర విభాగాలు సంయుక్తంగా క్షేత్ర సందర్శనకు వెళ్లడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా చొప్పల గ్రామంలోని దేవర్ల గుట్ట పై ఉన్న వృక్ష వైవిధ్యమును, దామరవాయి లో ఉన్న మూడు వేల సంవత్సరాల క్రితం నాటి సమాధులను మరియు రామప్ప చెరువును సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటన వల్ల పాఠ్య అంశాలపై పూర్తి అవగాహన ప్రత్యక్షగాపొందడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జె. మిల్టన్ ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహనతో పాటు అదనంగా పాఠ్యాంశం పై విషయపరిజ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎస్. శ్యామ్ ప్రసాద్,డాక్టర్ ఎన్.నాగ సమీరా జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎ. శ్రీను లు పాల్గొన్నారు.



## ఎం.బి.సి చైర్మన్ జెర్రిపెట
## జైపాల్ ను సన్మానించిన బోదాసు లక్ష్మీనారాయణ

శేరిలింగంపల్లి మార్చ్ 20 జనసముద్రం న్యూస్నూతనంగా ఎం.బి.సి చైర్మన్ గా ఎన్నికైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెర్రిపెటి జైపాల్ ను వారి నివాసంలో కలిసి సన్మానించి శుభకాంక్షలు తెలియచేసిన బోదాసు లక్ష్మీనారాయణ కాంటెస్టెంట్ కార్పొరేటర్, టి.ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య. ఈ సందర్భంగా జెర్రిపెటి జైపాల్ మాట్లాడుతూ తనను గుర్తించి ఎం.బి.సి చైర్మన్ పదవీ ఇవ్వడం చాల సంతోషంగా ఉందని నేను పదకి న్యాయం చేస్తానని అన్నారు నాకు శుభకాంక్షలు తెలిపిన ప్రతి వొక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు, సి.ఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమములో నాగారం బాబు,చిన్న దుర్గయ్య, బోదాసు నరేష్,రూపానీ సత్యనారాయణ,జె యాదగిరి, సుంచు నర్సింగరావు, మైలారం నాగేందర్, కె.సత్యనారాయణ మన్మోహన్,రాజు, మిత్రులు ,శ్రేయోభిలాషలు పల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధికి నివారణ తప్పనిసరి

### ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య



మునగాల జన సముద్రం న్యూస్ ప్రతినిధి మార్చి 20 మునగాల మండలం మునగాల గ్రామములో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య .పశుపోషకులకు అత్యంత ఆర్థిక నష్టం కల్గించే గాలికుంటు వ్యాధిని దేశంలో సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమము జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న నేపద్యంలో తనిఖీలో భాగంగా మునగాల గ్రామాన్ని సందర్శించి, టీకాల నిర్వహణ పరిశీలించి మండలం లో టీకా కార్యక్రమం మందకొడిగా సాగడం పై విచారించి , సకాలంలో మండల పశువులన్నింటికీ టీకాలు పూర్తిచేయడానికి టీకాల గురించి పశు పోషకులకి ముందస్తు సమాచారం కోసం గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని , గ్రామపంచాయితీలకు సమాచారం ఇచ్చి వారి సహకారం తీసుకోవాలని , ట మకా ద్వారా లేదా మైకుల ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సామాజిక మాద్యమాలద్వారా ప్రచారం మరియు టీకా ఆవశ్యకత పై అవగాహన కల్పించాలని ,ప్రభావవంతంగా టీకాల నిర్వహణకు గ్రామ ప్రధాన కూడళ్లలో క్యాంపులు నిర్వహించి సామూహిక టీకాలు వేయాలని తద్వారా పశుపోషకులు పశువులకి శతశాతం టీకాలు అవకాశాన్ని వినియోగించుకుంటారని సిబ్బందికి సూచించారు. మనిషికి ఆధార్ నెంబర్ లాగా పశువులకి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన చెవిపోగులు ప్రతీ పశువుకి ఉండాలని, చెవిపోగులు ఊడిపోయిన పశువులకు కొత్తగా పుట్టిన దూడలకు చెవిపోగులు వేసి అట్టి నెంబర్ ని భారత్ పశుధాన్ ఆప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ టీకాల నుండి ఏ పశువులకీ మినహాయింపు లేదని, టీకా వివరాలను సైతం వెంటనే అంతర్జాలంలో నమోదు చేయాలని , టీకా నమోదు రిజిస్టర్ లో విధిగా రైతు పేరు తండ్రిపేరు,చరవాణి , ఆధార్ నెంబర్ నమోదు చేసి రైతు సంతకం తీసుకోవాలని , థర్డ్ పార్టీ విచారణలో భాగంగా రైతులకు నేరుగా ఫోన్ చేసి టీకా వివరాలను సేకరిస్తారని కాబట్టి సిబ్బంది వివరాల నమోదులో అత్యంత జాగారూ కులై ఉండాలని సూచించారు.ఉదయం సాయంత్రం వేళల్లోనే టీకాలు వేయాలని,టీకా నిర్వహణ సమయములో కోల్డ్ చెయిన్ నిర్వహణ లో అప్రమత్తంగా ఉండాలని, గ్రామములోని సమస్త అధికారులు , స్వచ్ఛంద సంస్థలు , పాల యూనియన్స్ తదితరులు అందరూ కార్యక్రమములో పాల్గొనాలని టీకా సమయములో ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగినచో వెంటనే స్పందించాలని అందుకోసం అత్యవసర మందుల కిట్ ని వెంట ఉంచుకోవాలని మండలములో నిర్ణీత షెడ్యూలు సమయములోనేటీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జిల్లా పశువైద్య కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ తో పాటు మండల పశువైద్యాధికారి, డా. ఇ. భాస్కర్ సిబ్బంది శ్రీను సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జీవనదుల పరిరక్షణ అందరి బాధ్యత

### ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా
### ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 'సేవ్ గోదావరి - క్లీన్ గోదావరి
### గోదావరి ఒడ్డున చెత్త చెదరాన్ని తొలగించిన విద్యార్థులు
### పరిశుభ్రమైన గోదావరితోనే ప్రాణులకు రక్షణ








జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్:మార్చి 20:జీవనదుల పరిరక్షణ అందరి బాధ్యతఅని,పరిశుభ్రతతో కూడిన గోదావరి నదితోనే సర్వ ప్రాణులకు రక్షణ లభిస్తుందని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. బుధవారం పట్టణంలోని గోదావరి నది ఒడ్డున పేరుకుపోయిన చెత్త చెదరాన్ని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ.... పరిశుభ్రమైన నీటితోనే సకల జీవరాశుల మనుగడ సాధ్యమవుతుందన్నారు. నీటి కాలుష్యం వలన అనేక అనర్థాలు కలిగి జీవకోటి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆయన వివరించారు. స్వచ్ఛమైన నీటితోనే అన్ని రకాల వృక్ష, జంతు జాతులు పరిరక్షించబడి ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా పండుగలు, ఇతర కార్యక్రమాల నేపథ్యంలో గోదావరి ఒడ్డున చెత్త వేయడం వలన నీరు కలుషితంగా మారి మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జీవ నదుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎన్ ఎస్ ఎస్ కో - ఆర్డినేటర్, రసాయన శాస్త్ర విభాగధిపతి కుమారస్వామి మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా కళాశాల విద్యార్థులతో కలిసి సేవ్ గోదావరి - క్లీన్ గోదావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సేవా దృక్పథం, జాతీయత అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. సుమారు 75 మంది విద్యార్థులు, అధ్యాపక బృందం గోదావరి నది ఒడ్డున చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ గంగయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనగర్ లో బాలాజీ తిరు కల్యాణోత్సవాలు

### భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి





జనసముద్రం న్యూస్ , మహేశ్వరం ప్రతినిధి మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటి శ్రీనగర్ లోని శ్రీ ఆదిలక్ష్మి అలిమేలుమంగ సమేత శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలు విజయ వంతంచేయాలని బి.జె.పి. రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్ ఆలయ అనువంశిక వ్యవస్థాపక ధర్మకర్తలు శేషం జగన్నాథాచారులు. శేషం సింహా చార్యులు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగాణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి21 గురువారం నుండి మార్చి 24 ఆదివారంవరకు నాలుగు రోజులు పాటు తిరుకళ్యాణ ఉత్సవాలు సంస్కృతిసంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తామని పేర్కొన్నారు 21నస్వామివారి ఊరేగింపు, ఉత్సవమూర్తులు గ్రామ దేవాలయం నుండిగుట్టపైకి వేంచేయుట 22న ఎదుర్కోలు తిరుకళ్యాణమహెూత్సవం 23న రాత్రి రధోత్సవం. 24న తిరిగి మంఖాల్ గ్రామానికి ఉత్సవమూర్తులు ఉరేగింపుగా తరలిస్తున్నట్లు వివరించారు. నాలుగు రోజుల పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు వీరేందర్ గౌడ్ సహకారంతోనిర్వహిస్తామని తెలిపారు. 110 సంవత్సరాలుగా ఆనవాయతిగా వస్తున్న తిరుకళ్యాణ ఉత్సవాల్లో ప్రతి యేటా భక్తులసంఖ్య పెరుగుతుందని ఈ సంవత్సరం 20 వేల మంది భక్తులుహజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటులేకుండా ఏర్పాటు పూర్తి చేశారు. శ్రీనగర్, మంఖల్, తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూర్ తోపాటు హైదరాబాద్ నుండి పెద్ద ఎత్తున భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలోభక్తులు ఆర్ . మదన్ మోహన్ గుప్తా శివయ్య గౌడ్బోధ యాదగిరి రెడ్డి, బాకి విలాస్ జాపాల సుధాకర్ ,కె. శ్రీనివాస్ నాయక్.కె. నర్సింహ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ చెన్నారెడ్డి శేషం సింహాచార్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్, మామిడి పంటలలో సస్యరక్షణ

జనసముద్రం న్యూస్ కోహెడ మార్చి 20:( కోహెడ ప్రసాదరావు )

భూసార పరీక్షలతో పాటు యాజమాన్య పద్ధతులను సరియైన రీతిలో అవలంబించిన పక్షంలో రైతులు ఆయిల్ ఫామ్ పంటల్లో గణనీయమైన లాభాలు ఆర్జించవచ్చునని స్పీక్, గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ బాలమురుగన్ అన్నారు స్పీక్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన కోహెడ లో బాలకిషన్ ఆయిల్ ఫామ్ తోటలో ఆయిల్ ఫామ్ మామిడి పంటల మీద రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఈ పంటలపై అవగాహన కల్పించారు. యాజమాన్య పద్ధతులను వివరించడంతోపాటు పంటల దిగుబడి కి తీసుకోవలసిన తగు జాగ్రత్తలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సురేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకొని సరియైన మోతాదులో ఎరువులను వాడుకోవాలని సూచించారు. చీడపీడల నివారణ చర్యలు, నీటి యజమాన్యం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ బాలముర్గన్, ఆయిల్ ఫామ్ ఏరియా ఆఫీసర్ రాము, డీలర్స్ చొక్కా రావు, శ్రీనివాస్ రెడ్డి, మరియు 130 మంది రైతులు పాల్గొన్నారు.





## నూతన గవర్నర్ సి.పి. రాధా కృష్ణన్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వకుళా భరణం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 20:తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా, పదవీ భాధ్యతలు చేపట్టిన, శ్రీ సి.పి. రాధా కృష్ణన్ ను రాజ్ భవన్ లో బుధవారం నాడు కలిసి, రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అంతకుముందు రాజ్ భవన్ లో జరిగిన, నూతన గవర్నర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో వకుళాభరణం పాల్గొన్నారు.



## ఘనంగా జనగాం పాండు జన్మదిన వేడుకలు నిర్వహించిన వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 20 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు జన్మదినం సందర్బంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జనగాం పాండు జన్మదిన వేడుకలు నిర్వహించి కెక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శు భకాంక్షలు తెలిపిన భువనగిరి మండల వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కూనూరు గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్,తాజ్పూర్ గ్రామశాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్,చీమలకొండూరు గ్రామశాఖ అధ్యక్షులు పల్లెర్ల జంగీర్,వీరవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు రేపక యాదగిరి మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోని పుట్టినరోజు శుభకాంక్షలు తెలియజేసారు.



## 8వ వార్డు కు చెందిన 40 కుటుంబాలు టీడీపీ లో చేరిక

జనసముద్రంన్యూస్, మార్చి 20, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని 8 వ వార్డుకు చెందిన 40 కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలోకి చేరడం జరిగింది. వారికి టీడీపీ,జనసేన పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న జూలకంటి,కొమెర

జనసముద్రంన్యూస్, మార్చి 20, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణం లోని 8వ వార్డులో టీడీపీ కార్యకర్త భాగం హనుమంతరావు కూతురు పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొని భాగం నాగలక్ష్మి ని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బూత్ ఇంచార్జ్ లు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జాటోత్ ఠాను నాయక్ గారి 74 వ వర్ధంతి

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 20 మానుకోట అంబెడ్కర్ విగ్రహం ఎదుట సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు లంబాడి బిడ్డ జాటోత్ ఠాను నాయక్ 74వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ గుండాలను నిజాం రజాకారులను ఎదిరించిన ధైర్యశాలి. 1950 మార్చి 20న ముంద్రాయి దగ్గర దొర గుండాలతో పోరాడుతూ వీరమరణం పొందాడు. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణకు రాకముందే ఠాను నాయక్ కుటుంబం దొరలను ఎదిరించి భూములపై తమ హక్కులను సాధించుకున్నది. తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసింది ఠాను నాయక్ కుటుంబమే. జనగామ జిల్లా మంద్రాయి దగ్గర ధర్మానాయక్ తండాలోని గిరిజనుల భూములను దొరలు ఆక్రమించారు. పోరాటం తప్ప మరో మార్గం లేదని, దున్నేవాడిదే భూమి అనే ని నాదంతో దొరలకు ఎదురు తిరిగారు. జటౌత్ హము నాయక్ మంగి భాయ్ కి ఆరుగురు కొడుకులు .వీరు చిన్నప్పటినుండే ధైర్యవంతులు, కఠోర దీక్ష కలిగినవారు. దళ కమాండర్ గా ఉన్న జటౌత్ ఠాను నాయక్ అన్నలు ఐదుగురిని సజీవ దహనం చేశారు దొరలు. ఠాను నాయక్ మాత్రం పోలీసులకు చిక్కలేదు. ఆఖరికి ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మంద్రాయి సమీపంలోని నీలిబండ తండాలో పోలీసులు ఠాను నాయక్ ను పట్టుకొని గడిలోని బండి చక్రానికి కట్టేసి అతికిరాతకంగా హింసించి మూడు బుల్లెట్లతో చంపుతుంటే కమ్యూనిస్టు జిందాబాద్ రజాకార్ల రాక్షసత్వం నశించాలి అంటూ తుది శ్వాస విడిచారు. అటువంటి వీరమరణం పొందిన లంబాడి ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ చరిత్రను కళ్ళకు అద్దినట్టుగా వీర తెలంగాణ సినిమాలో ఆర్.నారాయణమూర్తి చూపించారు. కానీ మొన్న విడుదలైన రజాకార్ సినిమాలో ఠాను నాయక్ చరిత్రను అసలు చూపకుండా



అగ్రవర్ణ దర్శకుడు సత్యనారాయణ కుట్రపూరితంగా రజాకార్ సినిమాలో ఒక లంబాడి బిడ్డ చరిత్రను చూపకపోవడాన్ని సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని,అలాగే ఠాను నాయక్ విగ్రహాన్ని కోర్టు ఆవరణ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధారవత్ మోతిలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్, రాష్ట్ర మహిళ సేన నాయకురాలు లకావత్ పద్మబాయ్, జిల్లా అధికార ప్రతినిదులు మాలోత్ సురేష్ నాయక్, జర్పుల బాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి బాయి, పూజ బాయి, లక్ష్మీ బాయి, పట్టణ అధ్యక్షులు బొడ దిలీప్ నాయక్, గుగులోత్ మాలు నాయక్, 6వ వార్డు అధ్యక్షులు బొడ సుమన్ నాయక్, కార్ యూనియన్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షులు బానోత్ నరేందర్ నాయక్ ,మనోహర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల కరపత్రాలు ప్రచార సామాగ్రి ప్రింట్ చేయాలి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20బుధవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కలిసి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 127- ఏ ప్రకారం కరపత్రముల, గోడ పత్రికల, పోస్టర్ల తదితర ప్రచురణల గురించి గల నిబంధనలు పాటించాలని,ఎన్నికల ప్రచారం గురించి ముద్రించే కర పత్రములు, గోడ పత్రికలు, పోస్టర్లు, ఫ్లెక్సీ తదితర ముద్రించే వాటిపై తప్పనిసరిగా ముద్రించే వారి పేరు (ప్రచురణ కర్త), చిరునామా, ప్రతుల సంఖ్య మరియు ప్రింటర్ పేరు వాటిపై వుండాలనీ, పై వాటిని ముద్రించే ముందు ముద్రించే వ్యక్తి (ప్రచురణ కర్త) డిక్లరేషన్ రెండు ప్రతులను తనకు వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల సంతకములతో ప్రింటర్ కు ఇవ్వవలెనని, ముద్రణ అయిన తదుపరి అట్టి డిక్లరేషన్ ఒక ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా రాష్ట్ర రాజధాని అయినచో ప్రధాన ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారికి జిల్లా కేంద్రంలో ముద్రించబడినచో జిల్లా కలెక్టర్/ మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా సమర్పించాలని, ఏ రాజకీయ పార్టీ పోటీ చేసి అభ్యర్థి పై నిబంధనను ఉల్లంగించినచో (06) మాసముల వరకు జైలు శిక్ష లేదా (2వేల) రూపాయల వరకు జరిమానా లేదా రెండూను విధించబడునన్నారు. ప్రింట్ మీడియా ముఖ్యంగా వార్తా పత్రికలలో సరోగేట్ ప్రచురణలు అనగా ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీలకు,అభ్యర్థులకు అనుకూలంగా వచ్చే వార్తా కథనాలు, సంపాదకీయాలు మొదలగు వాటిపై నిశిత పరిశీలన చేయుటకు భారత ఎన్నికల సంఘం సూచనలు జారీ చేయడం జరిగినది. ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1951 లోని సెక్షన్ 77(1) ప్రకారం పై అట్టి వార్తా కథనాల ద్వారా జరిగే ఖర్చునుకూడా రాజకీయ పార్టీల / పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖాతాలో నమోదు చేయవలసి వుంటుందన్నారు.అభ్యర్థి యొక్క అనుమతి లేకుండా ప్రకటనల వార్తా కథనాలు ముద్రించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 171 హెచ్ ప్రకారం నిషేధమని ప్రింట్ మీడియా వారు ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రత్యేకంగా ఏదేని అభ్యర్థి తరపున ప్రకటనలు ఇచ్చేందుకు గాను ముద్రించే వారి పేరు (ప్రచురణకర్త), మరియు ముద్రించిన ప్రకటన ప్రతిని సమర్పించాలని,



జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగినదనీ ఇట్టి కమిటీ 13.04.2004 గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వుల మరియు రాజ్యాంగం లోని ' ఆర్టికల్ 142 ప్రకారం ఏర్పాటు చేయడం జరిగినదని, ఈ కమిటీ ప్రింట్ మీడియా లో స్థానిక వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, కరపత్రములు మరియు పోస్టర్లపై పర్యవేక్షణ వుంటుందన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా అనగా రేడియో, ప్రైవేటు ఎఫ్ఎం, టీవీ చానెళ్ళు, కేబుల్ నెట్ వర్క్, సోషల్ మీడియా వాటిపై పర్యవేక్షణ వుంటుంది.ఎలక్ట్రానిక్ మీడియా కు సంబంధించి ప్రకటనలకు గాను ప్రసారం చేయబోయే వాటి వ్రాత ప్రతులు మరియు సిడి రెండు చొప్పున కమిటీకి ఆమోదం గురించి (72) గంటల ముందు సమర్పించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని విభాగాల వారీగా ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిస్టిక్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ ఆఫీసర్ (డిసిఓ) వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మదా, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, ప్రింటర్స్ వీరభద్రా చారి, యాకుబ్ రెడ్డి, రామకృష్ణ, నాగార్జున, రమేష్, రాజు, వి ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు

## టిఆర్పిఎస్ పట్టణ గ్రామీణ వైద్యుల సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి

శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ మార్చ్ 20 జనసముద్రం న్యూస్ మాదాపూర్, పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్లో టిఆర్పిఎస్ పట్టణ గ్రామీణ వైద్యుల సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి హాజరయ్యారు సుమారుగా ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 300 మంది డాక్టర్లు హాజరైనారు హైదరాబాద్ లోని ఒక ప్రముఖ హాస్పిటల్ వారి సౌజన్యంతో సిపిఆర్ ట్రైనింగ్ కూడా అందరికీ శిక్షణ ఇచ్చారు రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ మాట్లాడుతూ హద్దు మీరి వైద్యం చేయకుండా, ప్రాథమిక చికిత్స వరకే వైద్యం చేసే పేదల పేదోళ్లు గా డాక్టర్లు ఆర్ఎంపి గ్రామీణ వైద్యులనూ అనవసరంగా విజిలెన్స్, వైద్య శాఖ అధికారులు, గత రెండు మూడు నెలలుగా, అఖిల పేరుపై భయభ్రాంతులకు గురిచేసి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తనిఖీ లు చేస్తున్నారు.గత ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి,జీవోలు విడుదల చేసి,బడ్జెట్ కేటాయించి శిక్షణ తరగతులు ప్రవేశపెట్టినారు గవర్నమెంట్ ఆర్డర్స్ ప్రకారం విధి విధానాలతో కూడిన, శిక్షణా తరగతులు తీసుకొని, ప్రాథమిక సేవ వరకే తెలంగాణ రాష్ట్రంలో, ప్రజలకు, రోగులకు సేవలందిస్తున్నారు.క్వాలిఫై డాక్టర్లు శిక్షణ ఇచ్చి, ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ ఇచ్చినా వారే - ఇప్పుడు తనిఖీలు దాడులు చేయడం బాధాకరంగా ఉందని ఆయన అన్నారు పట్టణ గ్రామీణ వైద్యులూ ఎప్పటికీ ఇప్పటికీ, గురువుగా భావించే క్వాలిఫైడ్ డాక్టర్స్ (ఎంబిబిఎస్) ఇలా తనిఖీలు చేయడం సమంజసం కాదు అని అన్నారు.పట్టణ గ్రామీణ వైద్యులు వద్దు మీరీ, మోతాదు మించి, అక్కడక్కడ ఎవరన్నా ఒకరు వైద్య సేవలు అందిస్తే వైద్యశాఖ చట్టం వారి పని వారు చేస్తారని సమావేశంలో డాక్టర్ ఎస్వీఆర్ అన్నారు.ఈ సమావేశంలో ఒక మెడికల్



ప్రైవేట్ సంస్థ వారిచే సమావేశానికి హాజరైనా ప్రతి ఆర్ ఎం పి పి ఎం పి వైద్యునికి ఒక లక్ష యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ మరియు వైద్యం గురించి ఏ ప్రైవేట్ హాస్పిటల్ పోయిన డిస్కౌంట్ కార్డు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి చేతుల మీదుగా సుమారుగా 300 మందికి ఇవ్వడం జరిగింది.చివరిగా ఆయన మాట్లాడుతూ అతి తొందరలో రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాల రాష్ట్ర నాయకుల తో హైదరాబాద్ లో (జేఏసీ ) మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి గారిని,వైద్యశాఖ మంత్రి గారిని, కలసి తనిఖీలు ఆపాలని, శిక్షణా తరగతులు ఇచ్చి, గుర్తింపు చట్టబద్రత కల్పియాలని, సటిఫికెట్స్,ఐడి కార్డ్స్ ఇవ్వాలని మనవి చేస్తాను అని అన్నారు.

# అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారు" రైల్వే కోడూరు నియోజకవర్గంలో, పలు కార్యక్రమాల్లో, సుడిగాలి పర్యటన

### చిట్వేల్ నందు పొన్నం శివయ్య గారి కుమార్తె పెళ్లికి హాజరై, బాలిరెడ్డిపల్లి శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట" కుంబాభిషేకం, మహోత్సవానికి హాజరవడం జరిగినది

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ రిపోర్టర్ :- మార్చ్ 20 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలంలోబాలిరెడ్డిపల్లి పంచాయతీ మిట్టమీద శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవానికి.. గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై.. సీతారాముల ఆశీర్వాదాలు అందుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ శ్రీ ముక్కా రుపానంద రెడ్డి "సతీమణి అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి" వారు చిట్వేల్ మండలం గొల్లపల్లి గ్రామం నక్కలపల్లి పంచాయతీ పాత చిట్వేల్ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రీ పోనగాని శివయ్య గారి కుమార్తె లక్ష్మీ ప్రసన్న వెడ్స్ శ్రీ గురుదత్త వధూవరుల పెళ్లికి హాజరైన "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మీ వారు" ఆశీర్వదించడం జరిగింది... ఈ కార్యక్రమంలో వీరాంజనేయ నాయుడు, లారీ సుబ్బరాయుడు, నాగార్జున నాయుడు, కోటేశ్వర్ నాయుడు, బొంతల నాగేశ్వర్, రోళ్ళ మోహన్, మల్లికార్జున యాదవ్, వెంకట్ రమణ, బాబు వెంకట్ రమణారెడ్డి, సుబ్బరాజు ,గజ్జల రమణారెడ్డి. ఎర్రగుంట్ల





మనోహర్ రెడ్డి. సిరిగిరి ఈశ్వర్ రెడ్డి. మాచుపల్లి చంద్రశేఖర్ రెడ్డి. రామారెడ్డి శ్రీనివాసులు రెడ్డి. నాగేళ్ల రామిరెడ్డి. ఎర్రగుంట్ల చంగల్ రెడ్డి. నాగేళ్లు చంద్రారెడ్డి. నాగేళ్ల సిద్ధారెడ్డి. సుబ్బరాజు. రవికుమార్ రాజు. వెంకటేశ్వరరాజు. బత్తిన వేణుగోపాల్ రెడ్డి. సింగమల విశ్వనాథరెడ్డి. రజనీకాంత్ రెడ్డి. జగదీశ్వర్ రెడ్డి. వాసుదేవ రెడ్డి. శేఖర్ రెడ్డి. వెంకటరమణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు..

# గుడివాడ అలంకృత ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళన సమావేశం





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.20. హమ్ ఏక్ – హమారి ఆవాజ్ ఏక్ – పేరుతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్,కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము సమావేశంలో భాగంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో వేలాదిగా పాల్గొన్న ముస్లిం సోదరులు. మాజీ ఎమ్మెల్సీ షరీఫ్, ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాములను తమ సాంప్రదాయం ప్రకారం సత్కరించిన ముస్లిం మత పెద్దలు.సమావేశంలో షరీఫ్ పాయింట్స్ఎన్నికల్లో మంచి పార్టీ అని, మంచి వ్యక్తులను ముస్లిం సోదరులు ఎన్నుకోవాలి. మన ఓటు బలంతో గెలిచిన ఎమ్మెల్యేలు,ఎంపీలపై ప్రభుత్వ వ్యవస్థ ఆధారపడి ఉంది. మనం ఓటు వేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండే పార్టీలు మనకు సేవకులుగా ఉంటారో, లేదా మనపై దాడులు చేస్తూ, హింసించేవారుగా ఉంటారో చూసుకొని ఓట్లు వేయాలి. సోదరులందరూ మంచి విధానంలో ముందుకు వెళ్లాలి.కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము పాయింట్స్ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు.పట్టుదలకు, ధైర్యానికి నిదర్శనమైన షరీఫ్ తో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం గర్వకారణం. మన ప్రజలందరికీ కళను ఇవాల్టికి సజీవంగా నిలబెట్టిన ఏకైక వ్యక్తి షరీఫ్. ఆదర్శప్రాయుడు షరీఫ్ స్ఫూర్తితో, మనమందరం మంచి కోసం పోరాడుదాం. పదిమందికి మంచి చేయడానికి నేను ప్రాధాన్యత ఇస్తాను. మంచి ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడంలో అందరం ఐక్యంగా కృషి చేద్దాం. మన భావితరాల భవిష్యత్తు కోసం , మనమందరం మంచి నిర్ణయం తీసుకోవాలి. పవిత్ర రంజాన్ మాసంలో ఆత్మీయ సమావేశంలో తనను భాగం చేసిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు.ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండలాల అధ్యక్షులు, టీడీపీ గ్రామ ,వార్డు పార్టీల అధ్యక్షులు, నాయకులు, మైనార్టీ యువత, మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కడప జిల్లాలో.. నిజం గెలవాలి
# నాలుగు రోజులు పాటు “నారా భువనేశ్వరి” పర్యటన

**పర్యటనలో భాగంగా ముక్కావారిపల్లి ఆంజనేయ స్వామి**

**విగ్రహం దగ్గర ఘన స్వాగతం పలకనున్న"ముక్కా వారి ఫ్యామిలీ**

**కోడూరు నియోజకవర్గంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి, ఘన స్వాగతం పలకనున్న**

**అతిరథ మహా రదులు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చ్ 20 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో (21/3/2024) నారా భువనేశ్వరి వారు “నిజం గెలవాలి” యాత్ర నాలుగు రోజులు పాటు ఉమ్మడి కడప జిల్లాలో పర్యటించనునారు... చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో బావొద్యోనికి గురై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించనున్న “నారా భువనేశ్వరి” 21%ర్% నా రాయచోటి పర్యటన 22 తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న నారా భువనేశ్వరి.. అనంతరం బద్వేలు నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన... తరువాత గూడూరు.. 23న సర్వేపల్లి లో నారా భువనేశ్వరి పర్యటన ఈ సందర్భంగా రైల్వే కోడూరు మీదుగా వస్తూ ముక్క వారి పల్లి ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతున్నది.... ఈ కార్యక్రమానికి టిడిపి ,జనసేన ,బిజెపి, నేతలు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొంటారని అంచనా ... ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల వారు పాల్గొని జయప్రదం చేస్తూ... వచ్చిన ప్రతి ఒక్కరికి ముక్క రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా భోజనం ఏర్పాట్లు సదుపాయం కూడా చేస్తున్నామని ఫౌండేషన్ వారు



తెలపడం జరిగినది, మొట్టమొదటిసారిగా రైల్వే కోడూరు నియోజవర్గం లోకి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వారు రావడం శుభ సూచకంగా భావిస్తూ....! ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అంటూ ఆప్యాయతతో తండోపతండాలుగా అభిమానులు వస్తారని తెలపడం జరిగినది..



## వైసీపీ పార్టీని వీడి టీడీపీ లోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 20, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,వెల్దుర్తి మండలం.మండలంలోని గొట్టిపాళ్ళ గ్రామానికి చెందిన 25 ఎస్సీ కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలోకి చేరడం జరిగింది. వారికి బ్రహ్మానందరెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుడివాడ పట్టణ ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులకు చేయూత

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.20.గుడివాడ రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలో నివసిస్తున్న పడమట కనకదుర్గ గారి ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోవడంతో గుడివాడ పట్టణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు అక్కడికి వెళ్లి వారిని పరామర్శించి బియ్యం నిత్యవసర సరుకులు మరియు టెంట్, వంట సామాగ్రి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బావిరి శంకర్ నాథ్ మాట్లాడుతూ చాలామంది రెడ్ క్రాస్ అంటే రక్తదానం చేయడమే అనుకుంటారు కానీ ఎవరైనా ఇబ్బందులు ఉన్నప్పుడు , ఫైర్ యాక్సిడెంట్ అయినప్పుడు మా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వారికి వంట సామాగ్రి,టెంట్, బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా సమాచారం తెలుసుకుని ఈ కుటుంబ సభ్యులకు మా వంతు సహాయం అందజేశామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మడక ప్రసాద్, ట్రెజరీ అనురాధ, పావని, సామాజికవేత్త ఆర్కే పాల్గొన్నారు



## విజయం మనదే డా.సునీల్ కుమార్

జన సముద్రం న్యూస్,20మార్చి,మడకశిర.శ్రీ సత్యసాయి జిల్లామడకశిర నియోజకవర్గం లోతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకుమడకశిర తెలుగుదేశం జనసేన భాజాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం చందకచర్ల గ్రామంలో ప్రారంభించారుమడకశిర చందకచర్ల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం ,జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.సునీల్ కుమార్.అశేష జన వాహిని మధ్య మంగళహారతులిచ్చి దీవెనలిచ్చిన మహిళలు ప్రజల జే జే ల నడుమ విజయం మనదే అంటూ ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి లో బాగం పంచుకోవాలని మీ వోటు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి వేయించి కదన రంగం లో తెలుగోడి సత్తా చాటాలని మడకశిర నియోజకవర్గం ఎన్డీయే కూటమి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.చందకచర్ల వైఎస్ఆర్సిపి సర్పంచ్ ప్రభావతి బాయ్ కి పసుపు కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ సునీల్ కుమార్రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్న ప్రభావతి భాయ్ .తెలుగుదేశం జనసేన భాజపా అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## రాచురు గ్రామం లో జర్నలిస్ట్ పుట్టా కుమార్ ఎన్నికల ప్రచారం

(జనసముద్రంన్యూస్, ఏలూరు జిల్లా, మర్చి 20)

మర్చి 20, బుధవారం న ఉంగుటూరు ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీలో నిలబడకపోతున్న జర్నలిస్ట్ పుట్టా కుమార్ తమ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఉంగుటూరు మండలం రాచురు గ్రామం లో ప్రచారం చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తన ప్రచారం మొదలుపెట్టారు. ఇంటింటికి వెళ్లి తన ఎన్నికల ప్రచారం కొనసాగించారు. పార్టీ ల ప్రలోబలకు లొంగకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని పుట్టా కుమార్ హితము పలికారు.



## భాజపా,టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించండి భాజపా

జన సముద్రం న్యూస్ కూనవరం మార్చి 20: కూనవరం మండలం లోని వెంకన్నగూడెం గ్రామంలో, బి జె పి , నాలుగు మండలాల మండల స్థాయి సమావేశం కిసాన్ మోర్చారాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు అధ్యక్షతన జరిగింది. రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి, తెలుగు దేశం, జనసేన, బి జె పి అభ్యర్థులను గెలపించుకొనుటకు కార్య కర్తలు సిద్దం కావాలని సమావేశంలో కార్యకర్తలుకు, నాయకులుకు సూచించారు.వారం రోజుల్లో నాలుగు మండలాల్లో కార్య కర్తల విసృత స్థాయి సమావేశావేషాలు నిర్వహించి ఎన్నికల రంగంలో సిద్దం చేయాలని పిలుపు నివ్వటం జరిగింది. ఎన్డీయే కూటమి గెలుపు ఆపేందుకు వైసీపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచారు. సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ కారం దారయ్య, కీషాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల. సత్యనారాయణ, దళిత మోర్చా జిల్లా ప్రెసిడెంట్ చింతా దుర్గారావు, సన్యాసి మల్లయ్య పంపు భూపేష్, మోదుగు పెరమయ్య డి వి ఎస్ రమణారెడ్డి, ముత్యాల రాంబాబు, కరక పవన్,కడుపు రాజు, బొర్రా కామేశ్వరి,ఉయిక రత్తయ్యు,ఎం జానీ,ఉయిక శంకర్,దాసరి వేంకట రమణ, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## గన్నవరం లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించిన వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థ

జనసముద్రంన్యూస్, మార్చి 20,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నీటి నాణ్యత పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్లాక్ కో ఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నాణ్యత పరీక్షల వల్ల వేసవి కాలంలో వచ్చే అనారోగ్య సమస్యలకు ముందుగానే చెక్ పెట్టవచ్చని తెలిపారు. త్రాగునీటికి ఉపయోగించే ప్రతి ఒక్క బోరు నీటిని నాణ్యత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఈ గ్రామంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామంలో ఒకటి ఇంజక్షన్ బోర్ వెల్, మూడు వాన నీటి పరిరక్షణ నిర్మాణాలు నిర్మించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఫ్ రవి వర్మ, లక్ష్మణ్ రావు, వెంకట రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా చిట్వేలి లో వైసీపీ కార్యాలయం ప్రారంభం

చిట్వేలి జనసముద్రం మార్చి 20 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి సర్కిల్ వద్ద పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరైనారు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మండల లోని ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగింది కార్యాలయ ప్రారంభానికి స్థానిక నాయకులు చిట్వేలి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి చిట్వేల్ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నడిపించారు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోవు సాధారణ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా ఒక సైనికుడి లాగా పనిచేసి తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఏర్పడేందుకు కృషి చేయాలని ఆయన కోరారు స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి మాట్లాడుతూ మన పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించాలని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ 2024లో ప్రమాణ స్వీకారం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు చెవ్వు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చిట్వేలి మండలంలో పార్టీ బలోపేతానికి మిగతా మండల నాయకులను కలుపుకుంటూ వెళ్తానని అందరూ కూడా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు ఎల్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల రారాజు ప్రజా బంధువుడు జగన్ ముఖ్యమంత్రి కావడమే అందరి దేంగా పనిచేయాలని ఆయన కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కోడూరు మండల అధ్యక్షుడు ద్వజారెడ్డి వ్యవసాయ జిల్లా సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి కోడూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అంబటి మురళి చిట్వేలిఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కోడూరు ఉప సర్పంచ్ సాయి రాష్ట్ర కనీస వేతనాల కమిటీ మెంబర్ మలిశెట్టి వెంకటరమణ పోలోపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు దేవరాజు మాలే మార్పుపురం సర్పంచ్ ఈశ్వరయ్య చేర్లపల్లి సర్పంచ్ ఈశ్వరయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద నాగేశ్వర చిట్వేలు సచివాలయ కన్వీనర్ హజరత్ రెడ్డి చిట్వేల్ వైఎస్ఆర్సిపి యువ నాయకుడు నవీన్ రాజు కుంట వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణ అనుంపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు నరసయ్య భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు



## కోడూరు నియోజకవర్గంలో స్వేచ్ఛ యుతఎన్నికలే లక్ష్యం

### చిట్వేలి మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్వో

చిట్వేలు జన సముద్రం మార్చి 20 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని మిట్టపల్లి హరిజనవాడ రంప వారి పల్లి హరిజనవాడ ఎస్టీ కాలనీవాసులు సి కందుల వారి పల్లి పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది గత 40 సంవత్సరాల నుండి తమ ఓటు వేయడానికి అగ్ర కులాల వారు అడ్డు తగులుతూఉండేవారు స్థానిక మండల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాగైనా సరే ఇప్పుడు జరుగు సాధారణ ఎలక్షన్ లో ఓటు హక్కు వేయిస్తామని గ్రామాలకు వచ్చి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి నియోజకవర్గపు రిటర్నింగ్ ఆఫీసర్ లీలావతి తన సిబ్బందితో ఆ ప్రాంతాలని సందర్శించారు మండల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మీకు అందరికీ ఓటు వేసే అవకాశం కల్పించడానికి కృషిచేసి ఓటు వేయిస్తారని అవసరమైతే పోలింగ్ రోజున తను కూడా పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది కోడూరు నియోజకవర్గపు రిటర్నింగ్ అధికారితో పాటు రాజంపేట డిఎస్పి సీఐ తాసిల్దార్ జ్ఞానేశ్వరి ఎండిఓ రంగారావు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు మొత్తం సమంత ప్రాంతాలను సందర్శించడం జరిగింది ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది ప్రతి ఒక్కరూ ఓటు వేసుకునే అవకాశం ఉండాలి ఎక్కడైనా సరే ఏ పోలింగ్ కేంద్రంలోనైనా పోలింగ్ సరిగా జరగలేదని ఎవరైనా సరే పోలింగ్ జరగకుండా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన కఠినంగా వ్యవహరిస్తామని అవసరమైతే కేసులు కూడా బుక్ చేసి వారిని అరెస్టు చేయడం కూడా జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది స్థానికవాసులు కొండంత ధైర్యంతో ఈసారి ఎలాగైనా సరే మేమంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కలుగుతుందని ఓటు వేయడానికి ఎదురుచూస్తున్నారు మాకు కూడా ప్రజాస్వామ్యం వచ్చిందని మాకు నచ్చిన ప్రతినిధికి మేము ఓటు వేసుకునే అవకాశం కలిగిందని అందుకు ఆర్వో లీలావతికి సంబంధిత పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది సంబంధిత గ్రామాల ప్రజలు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## తల్లిదండ్రులకు జ్ఞాపకార్థంగా రచ్చబండ నిర్మించిన తనయుడు



చిట్వేలి జనసముద్రం మార్చి 20 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రపంచంలోనే వీరి ప్రేమను నిర్వచించడం కష్టము ప్రతి వ్యక్తి తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండాలి బ్రతికి ఉన్నప్పుడు వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది తన తల్లిదండ్రులను అమితంగా ప్రేమించి ఆరాధించే మార్గోపల్లికి చెందిన మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ గల్లా సుబ్రహ్మణ్యం వాళ్లు కీర్తి చేసిన అయిన తర్వాత వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉండేవాడు ఎలాగైనా సరే వారి జ్ఞాపకార్థంగా ఏదో ఒకటి నిర్మించాలని సంకల్పించి తన గ్రామంలో ప్రజలు సేద తీరడానికి అనువైన ప్రదేశంలో రచ్చబండను నిర్మించి తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమను చాటుకున్నాడు గల్లా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జీవితంలో ప్రతి వ్యక్తికి తల్లిదండ్రుల కంటే మించిన దైవము లేదు తల్లిదండ్రులను ఎంతగా అయితే ప్రేమిస్తారో మీరు అంత గొప్పగా సమాజంలో పుట్టించబడతారు చాలామంది చదువుకున్న నేటి సమాజంలో తల్లిదండ్రులను అనాథ శ్రమలలో వదిలి ఏదో సాధించాము చేసాము అనే ఘనకార్యం ఊహించుకుంటూ ఉంటారు తన బిడ్డకు ఎలాంటి సమస్య వచ్చినా వారి ప్రేమ పల్లడిని పోతుంది చిన్న నాడు నిన్ను ఎంత ప్రేమగా అయితే ఆరాధించి నీకు అనునిత్యం అండగా ఉన్న తల్లిదండ్రులకు వారి ముసలి వయసులో నీవు కూడా అలాగే ఉండాలని వారు ఆ వయసులో చిన్న పిల్లల కంటే కూడా చాలా చిన్న మనస్ఫూర్తితో ఉంటారని వారిని అర్థం చేసుకోండి అని ఆయన కోరారు



## ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 20పోలవరం సుమారుగా మండలంలో 100 ఎకరాలు నేల ఒరిగాయి. బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. వీసిన ఈధురు గాలులకు మండలంలో పలుచోట్ల మొక్కజొన్న చేలు నేలకులాయి. పండించిన పంట గాలివానకు నేలకు కూలడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని కొణతాల సురేష్ బాబు కౌలు రైతు ఆవేదనను వ్యక్తం చేశారు. తను 5ఎకరాలు మొక్కజొన్న వ్యవసాయం చేస్తున్నానని బుధవారం వీచిన ఈధురు గాలులకు సుమారు రెండు ఎకరాలు మొక్కజొన్న నేలమట్టమయి తీవ్ర నష్టం వాటిలిందని వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కొణతాల సురేష్ బాబు కోరారు.

## వైసీపీ నుండి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొడ్డు నోబుల్



జనసముద్రం న్యూస్ కైకలూరు, మార్చి 20.ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ, ఎప్పటికప్పుడు కార్యకర్తలకు దిశానిర్దేశాలిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైసీపీ నాయకులు బొడ్డు నోబుల్ 2019 ఎన్నికల్లో శాసన సభ్యుడి గెలుపుకు కీలకపాత్ర పోషించిన సంగతి విదితమే, ఇదిలా ఉంటే తాజాగా బొడ్డు నోబుల్ ను అవమాన కారంగా మాట్లాడిన ఆడియో ఒకటి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే, అవమాన భారంతో ఉన్న నోబుల్ ను బుజ్జగింపు ప్రయత్నాలు చేశారు తప్ప దాన్ని ఖండించిన దాఖలాలు లేవు, అసంతృప్తితో ఉన్న ఆయన అభిమానుల కోరిక మేరకు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం, నియోజకవర్గ ప్రజలు కూడా ఆయనకు అండగానే ఉన్నారు, ఆయన రెబల్ అభ్యర్థిగా బరిలో దిగిన మరుక్షణం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారు ఆయన పక్షాన నిలబడడం కాయం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించేందుకు నియోజకవర్గ ప్రజలు సన్నద్ధమవుతున్నారు. గతంలో రాజరామచందర్ (రాజబాబు) రెబల్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన విషయం తెలిసిందే, అదే బాటలో ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొడ్డు నోబుల్ కు ఘన విజయం సాధించడంలో మా వంతు సహకారం అందిస్తామంటున్న కైకలూరు నియోజకవర్గ ప్రజలు ఇదే గనుక జరిగితే అధికార పార్టీ సీటు కోల్పోవడం ఖాయం అంటున్న విశ్లేషకులు.

## రైల్వే కోడూర్ ఎస్సీ నియోజకవర్గంలో... ఎస్టీలకు విలువ లేదా ఎమ్మెల్యే గారు

**రోడ్లు వెయ్యండి మహా ప్రభు అని సర్పంచ్ని వేడుకున్న**

**మీ ఊరు వాళ్ళందరూ నా కాళ్ళ దగ్గరకు వచ్చితే నేను అన్ని వసతులు చూస్తాను అంటున్న**

**"కొత్తపల్లి సర్పంచ్ రాజా"**

**నాలుగు దపాలు "ఎమ్మెల్యే శ్రీనివాసులకు ఓటు వేసి"**

**మా ఎస్ టి కులానికి చెందిన**

**"జడ్పిటిసి రత్నమ్మకు ఓటు వేసి" మా ఊరు వాళ్ళందరూ**

**"సర్పంచ్ రాజా కాళ్ళ దగ్గరకు వెళ్లాలా" చెప్పండి "అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారు"**

**మా ఎస్టీలకు అబద్ధాలు చెప్పి... ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యేకి**

**మా ఊరు సర్పంచికి.. ఇంత చిన్న చూపా..**

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి**

**జ్యోతి చిన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చ్ 20 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం. సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో 20/3/2024 ఉదయం 9 గంటలకు ఎస్ టి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది... ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగినది.. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూఎస్ ఉప్పరపల్లి పంచాయతీ లో కొత్తపల్లి ఎస్ టి కాలనీ గ్రామస్తులు గత 50 సంవత్సరాల నుండి అక్కడే నివసిస్తున్నారు.. అక్కడనుండి బజార్ కు పోవాలంటే సుమారుగా రోడ్డు దగ్గరికి 5 కిలోమీటర్లు దూరం ఉన్నది అకస్మాత్తుగా గర్భిణీ స్త్రీలు డెలివరీ టైమ్ లో మరియు పిల్లలు చదువుకోవడానికి పోవాలన్న. రాత్రిపూట బయటికి పోవాలన్న రోడ్డు సౌకర్యం లేక 50 సంవత్సరాలు నుండి గిరిజనులు అగసాట్లు పడుతూ ఉన్నా కూడా ఏ ప్రభుత్వం వచ్చిన ఏ ఒక్క అధికారి వచ్చిన గిరిజనులను పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు... గ్రామంలో వీధిలైట్లు రోడ్లు గ్రామ సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నా కూడా ప్రజా ప్రతినిధులు గాని. అధికారులు గానీ వచ్చి చూసిన పాపాన పోలేదని అన్నారు.. ఓట్లువేయించుకోవడమే తప్ప గిరిజనులు భవిష్యత్తును ఏ ఒక్క ప్రభుత్వం కూడా పట్టించుకోకుండా వాళ్లను చిన్నచూపు చూస్తూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పుడు ఉన్న సర్పంచి రాజా అనే వ్యక్తినీ రోడ్లు వేయమని గిరిజన బిడ్డలు అడిగినా కూడా గర్వంగా "మీరు అందరూ కూడా నా కాళ్ళ కాడికి వచ్చి అడుక్కుంటేనే నేను రోడ్లు వేస్తాను". మీ ఊరుని కూడా డెవలప్ చేస్తాను అంటున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు అంటే అంత చిన్నచూపు చూడడం అనేది మంచి పద్ధతి కాదు అని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఇంకా మనదేశంలో అమలు కానట్టే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గిరిజన బిడ్డలను అలా చిన్నచూపు చూసి వాళ్లను భయ భ్రాంతులకు గురి చేస్తున్నటువంటి సర్పంచి రాజాపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వమైన . అధికారులైన ఎలక్షన్ కు సంబంధించిన అధికారులు ఎవరైనా కూడా కనీసం కొత్తపల్లి గిరిజనులు గ్రామం నుండి ఓట్లు వేసేందుకు బూతులు దగ్గరకైనా గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎన్నోసార్లు అధికారులకు. రాజకీయ నాయకులు మొరిపెట్టుకున్న కూడా ఎవరు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కొత్తపల్లి సర్పంచ్ రాజా గిరిజన బిడ్డలపై కొంచెం అన్న విశ్వాసం లేకుండా వాళ్ళని చిన్నచూపు చూస్తూ అంటరాని తనంలా గిరిజనులను బానిసల్లాగా చూస్తున్నటువంటి "సర్పంచ్ రాజా" పై వెంటనే అన్నమయ్య జిల్లా కలెక్టర్ విచారణ జరిపి వారిపై తగు చర్యలు తీసుకొని గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తెలియజేసుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మహిళా సమైక్య రైల్వేకోడూరు మండల కార్యదర్శి తులసి. గ్రామస్తులు పాల్గొన్నారు

## మీరు గానీ విజిలేస్తే.. మడతెట్టేస్తారు

### అందుబాటులో 'సి విజిల్' యాప్

### ఇలా 100 నిమిషాల్లో ఫిర్యాదును పరిష్కరిస్తారు




జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:20 రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే..సార్వత్రిక ఎన్నికల(2024)కు నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్) అమల్లోకి వచ్చేసింది. ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు, నిబంధనల ఉల్లంఘనలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాటికి అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఇందులో పౌరులను సైతం భాగస్వాములను చేస్తోంది. 'సి విజిల్' యాప్ ద్వారా ఈ అవకాశం కల్పించింది. దాని గురించి తెలుసుకుని, నిబంధనలు ఉల్లంఘించే వారి పని పట్టండిలా.అసలు.. ఏంటిది ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఈ 'సి విజిల్' యాప్ అందుబాటులోకి వచ్చింది. ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందులో పొందుపరచవచ్చు. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారు. దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చు. పార్టీలకు అతీతంగా ఎవరు అవినీతికి పాల్పడినా ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు.రిజిస్టర్ చేసుకోండిలా.ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం వారి 'సి విజిల్' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ చరవాణి నంబరు ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి. ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేస్తే 'సి విజిల్' యాప్ సిద్ధమైనట్లే. దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు. ఎలాంటివి చేయవచ్చంటే. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి భిన్నంగా ఉన్న దేనిపైనైనా ఫిర్యాదు చేయవచ్చు. డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం. ఇలాంటి ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రికార్డ్ చేసి అప్‌లోడ్ చేయండి. ఎలా చేయాలంటే. మీ యాప్ తెరవగానే తెరపై 'ఫొటో', 'వీడియో', 'ఆడియో' అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు ఫొటో ద్వారా ఫిర్యాదు చేయాలనుకుంటే ఫొటో ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. మీ లొకేషన్ నమోదవుతుంది. ఉల్లంఘనకు సంబంధించిన ఫొటోను అప్‌లోడ్ చేయండి. ఏ రాష్ట్రం, ఏ నియోజకవర్గం తదితర వివరాలను నమోదు చేయాలి. సదరు ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాలి. ఇది ఎన్నికల సంఘానికి చేరుతుంది.5 నిమిషాల్లో రంగంలోకి అధికారులు యాప్‌లో వివరాలు పొందుపరచగానే జిల్లా ఎన్నికల అధికారి 5 నిమిషాల్లో.. దానిని ఫీల్డ్ యూనిట్‌కు పంపిస్తారు. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. విచారించి, 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తారు. ఆయన దానిపై 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. ఇలా 100 నిమిషాల్లో సి విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది. అడ్డుకట్ట వేయండి.తాయిలాలు పంచి, అక్రమాలకు పాల్పడి అధికార పీఠం ఎక్కాలనుకునే అరాచక రాజకీయ పార్టీలకు ఈ యాప్ ద్వారా చరమ గీతం పాడొచ్చు. ఈ రోజే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని.. ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘన కనిపిస్తే ఫిర్యాదు చేయండి. అక్రమాలకు అడ్డుకట్ట వేయండి. మీ పిల్లలు, రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం.. మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి

## రేపాల స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రంగ రంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు







మునగాల జన సముద్రం న్యూస్ ( ప్రతినిధి తోకల సైదులు) మార్చి 20 మునగాల మండలం రేపాల గ్రామంలో జయ జయ నరసింహ నామ స్వరంతో సంకీర్తనలు వేద పండితులు మంత్రాలతో.. భక్తజన కొలహణములో మంగళ వాయిద్యాల మధ్య రేపాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వేడుకల వైభవంగా బుధవారం ఊరేగింపు సేవలో భక్తులు స్థానాలు ఆచరించి. భక్తిశ్రద్ధలతో భగవంతుని కృపలో పాల్గొని పాలకాయలతో. దీపారాధనలతో. కోలాటాలతో మైమరిచిపోయారు. రేపాల శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ సారిక చిన్నరామయ్య. మాట్లాడుతూ ఈ ఆలయం మరొక ప్రత్యేకత, చరిత్ర ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి . వందల సంవత్సరాల చరిత్ర గల ఈ దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆనాటి జమీందారులకు కలలో వచ్చిన స్వప్నమే ఈ దేవాలయం నిర్మాణానికి నాంది అని గత. వందల సంవత్సరాల చరిత్ర గల ఈ దేవాలయం ఎంతో మహిమ నిమిత్తమైనది.రేపాల గుట్ట పైన స్వయంభు గావెలిసిన ఈ దేవాలయం ఎంతో చరిత్రమైనది మరియు మహిమ నిర్మితమైన క్షేత్రం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం పాల్గొన మాసంలో స్వామి వారికి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరుగుతాయి ఈ క్షేత్రం మునగాలకు దగ్గర్లో ఉంటుంది సూర్యాపేట నుండి కోదాడ వెళ్లే మార్గంలో మొద్దుల చెరువు నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో గల రేపాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ క్షేత్రం చాల పురాతనమైనది సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల దేవాలయం ఇది.స్వామివారి దివ్య మంగళ రూపాన్ని చూడటానికి రెండు కళ్ళు సరిపోవట. ప్రత్యేక కార్యక్రమాలు: వైకుంఠ ఏకాదశికి, శ్రీ శోభాకృత్ నామ సంవ్సరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విశేజా కార్యక్రమాలు నిర్వహించబడును. అర్చకులు చివలూరి రామకృష్ణ చార్యులు, చివలూరి విఘ్నేశాచార్యులు చివలూరి సాయి కృష్ణ చార్యులు మాట్లాడుతూ మా తాతలు తండ్రులు ఇదే గుడిలో అర్చకులుగా పనిచేశారు గుడి చాలా మహిమగల శక్తివంతమైన నరసింహస్వామి దేవాలయం అని అన్నారుస్వామివారి బ్రహ్మోత్సవాలు:శనివారంలి రాత్రి 8-00 గంటలకు: ధ్వజరోహణ కార్యక్రమం.24/03/2024 ఆదివారం సాయంత్రం 6 -00 గంటలకు: దినోత్సవం రాత్రి 10 -00 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 12-00 గంటలకు స్వామివారి కల్యాణోత్సవంది 25/3/2024 సోమవారంఉదయం.10 -00 గంటలకు లక్ష్మి కుంకుమార్చన.రాత్రి 7-00 గంటలకు గరుడసేవ26-03-24 మంగళవారం రాత్రి 8-00 గంటలకు: రథోత్సవం27/03/24 బుధవారం ఉదయం 10-00 గంటలకు చక్రతీర్థంరాత్రి: 8-00 గంటలకు పూర్ణాహుతి28/03/24 గురువారం మధ్యాహ్నం 12-00 గంటలకు గాందోలి (వసంతోత్సవం) రాత్రి 9-00 గంటలకు 18 సేవలు29/3/24 శుక్రవారంరాత్రి: 8-00 గంటలకు పవళింపు సేవ స్వామి వారు సిరిపురం వెళ్ళుట. ప్రధాన అర్చకులు తెలియపరిచినారు అలాగే స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల కోలాటం పోటీలు జరుగుతాయని దేవాలయ చైర్మన్ సారిక చిన్నరామయ్య యాదవ్ ధర్మకర్తలు తెలియపరిచారు కల్యాణోత్సవం... అధికారులు ప్రత్యేక ఏర్పాట్లుఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు రేపాల స్వయంభు లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు రంగ రంగ వైభవంగా సాగుతున్నాయి భక్తగనం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న స్వామివారి తిరు కళ్యాణం జరుగునుంది. ఇందుకోసం దేవస్థానం అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్సారిక చిన్న రామయ్య యాదవ్స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ మాట్లాడుతూనరసింహ అవతారం, శ్రీ నరసింహుడు, నరసింహావతారము, నరసింహావతారము, నరహరి నరసింహమూర్తి, నరసింహుడు ఇవన్నీ మహావిష్ణువు నాలుగవ అవతారాన్ని వర్ణించే నామములు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు సాధు పరిరక్షణ కొరకు దుష్ట శిక్షణ కొనకు ఆయన ఎన్నో అవతారాల్లో యుగయుగాన అవతరిస్తాడు అలాంటి అవతారంలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారంలో అంటారు. వాటీలో అతిముఖ్యమైన పది అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతార లలో నాలుగోవ అవతారము నరసింహ అవతారము. శ్రీ మహా రాజ్యలక్ష్మి సంబోధించే శ్రీ పదాన్ని చేర్చి శ్రీ నరసింహుడిని ఈ అవతార మూర్తిని స్మరిస్తారని ఆయన అన్నారు.



## పెన్షనర్ పుట్టినరోజు న బీద కుటుంబమునకు నిత్యావసర సరుకులు అందజేత

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:20తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యురాలు రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం జి కరుణ తన పుట్టినరోజు సందర్బంగా ఒక బీదకుటుంబంనకు బియ్యం, నిత్యావసర సరుకు అందజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా పెన్షనర్స్ దేవరకొండ సంఘం వినూతన కార్యక్రమాల ద్వార మరియు పెన్షనర్స్ అవసరాలను తెలుసుకొని స్పందిస్తూ అవసరాలను తీర్చడంలో ముందున్నారు అన్నారు మరియు నా పుట్టినరోజు సందర్బంగా బీద కుటుంబనకు సహాయం చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి లకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను అన్నారు. ఈ కార్యక్రమం కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ సారాధ్యములో జరిగినది.కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ కోరినదే తడవు కాదనకుండా ఒప్పుకున్నందులకు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కోశాధికారి పంగునూరు లింగయ్య, కార్యవర్గం సభ్యులు గుమ్మడవల్లి కోటయ్య, జంపాల యాదగిరి జి లక్ష్మీనారాయణ తదితరులు పాలుగోన్నారు



## రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండలంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి పట్నాలలో భాగంగా రేవెల్లి, పెద్దకుర్మపల్లె, చొప్పదండి మండల కేంద్రాల్లోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, ఎంపిటిసి తిరుపతి, కౌన్సిలర్ కొట్టె అశోక్, పట్టణ గౌడ సంఘం నాయకులు, నాయకులు మునిగాల చందు, కడారి శంకర్, మునిగాల రాజేందర్, కొత్తూరు మహేష్, సత్తు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, తోడేటి విద్యాసాగర్, ఆకుల సురేష్, కళ్యానపు శ్రీనివాస్, పాల్గొన్నారు.




## బీజేవైఎం జిల్లా కార్యదర్శికి నియామకపత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.20,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా మేకల పాండు నియామకమయ్యారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ పాండుకి నియామక పత్రాన్ని అందజేశారు.కట్టబెట్టిన పదవికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.



## పెద్ద పర్వతాపురంలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండలం పెద్ద పర్వతాపురం గ్రామంలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్ ప్రమాదం లో గాయపడిన వాహనదారునికి ఆపద్బాంధవుడుగా నిలిచిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 20:హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామనికి చెందిన దక్షిణామూర్తి వ్యాపార నిమిత్తం హుజురాబాద్ వచ్చీ తిరిగి తుమ్మ పెల్లికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై క్రిందపడినాడు.. తలకు తీవ్ర గాయాలు కావడంతోరోడ్డుమీదనే పడి ఉన్నాడు.అదే దారిలో సింగపూర్ తిన నివాసంనుండి హుజురాబాద్ కి వస్తున్న వోడితల ప్రణవ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి దక్షిణామూర్తిని చూసి హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి గాయపడిన దక్షిణామూర్తిని ఆస్పత్రికి పంపిస్తున్నామని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :పెద్దకడూరు మండల పరిధిలోని చిన్నాకడబురు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామిని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి కుటుంబ సమేతంగా వారి ఇంటి దేవుడైన చిన్నకడుబుర్ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో టిడిపి ఘన విజయం సాధిస్తుందని రాఘవేంద్ర రెడ్డి అన్నారు, అంతే కాకుండా నియోజకవర్గలలో అందుబాటులో ఉండి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ ఒక్క సారి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన గెలుపు కోసం కార్యకర్తలు ఆలయంలో మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకడుబుర్ హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, ఉరుకుంద,మహాదేవ్, సురేషనాయుడు, నర్సప్ప, బంగారయ్య, ప్రహ్లాదా, గోపాల్, అంపయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీని కలిసిన గాంధారి యువకులు

జన సముద్రం న్యూస్ గాంధారి ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బాల్మూరి ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలి పీన గాంధారి మండల యువకులు. ఈ కార్యక్రమంలో తూర్పు సత్యంరాజ్ ,సజన్ రాజ్,సంగాని సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

### మండల అధ్యక్షులు చెవ్వు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మహేష్ రెడ్డి



చిట్వేల్/ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 20 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ పట్టణం నడిబొడ్డున వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగారైల్వే కోడూరు నియోజకవర్గంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసియున్నజీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందువైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగాచిట్వేలు వైసీపీ మండల అధ్యక్షులు చెవ్వు శ్రీనివాసులరెడ్డి సర్పంచ్ చౌడవరం .మహేష్ రెడ్డి గొప్ప అన్నదానంఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరంలో వెలిసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం పట్టణం నడిబొడ్డున వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆనంద నిలయం లోని వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు గొప్ప అన్నదానం జరిపించిన వైసీపీ మండల అధ్యక్షులు చెవ్వు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ మహేష్ రెడ్డి మరి కొంతమంది చెవ్వు శ్రీనివాసులు రెడ్డి అభిమానులు





## వైసీపీ నుండి టి.డి.పి లోకి కొనసాగుతున్న వలసలు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. మార్చ్.20.గడపగడపకు శంఖారావం ఉధృతం చేయాలి - కార్యకర్తలకు యార్లగడ్డ పిలుపుగన్నవరం నియోజకవర్గ టి.డి.పి, జనసేన, బి.జె.పి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావులి బాపులపాడు మండలంలోని ఎ.సీతారామపురం మరియు ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామాల్లోని స్థానిక టి.డి.పి నాయకులు బుధవారం ఉదయం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి హాజరయ్యారు.ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల నేపథ్యంలో భవిష్యత్తు కార్యచరణపై కార్యకర్తలకు పలు సలహాలు, సూచనలు చేశారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎన్నికల ప్రచారంలో జనసైనికులు, బీజేపీ శ్రేణులు సైతం పాల్గొనాలని సూచించారు. అదే విధంగా ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీతో కలిసి పని చేస్తోన్న జనసేన, బీజేపీ శ్రేణులకు తగిన గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ-జనసేన-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో గన్నవరం నియోజకవర్గానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు కృషిచేస్తామని, నియోజకవర్గంలోని పేదలకు 15 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 2014-19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ని ఒక ఉత్తుంగ తరంగంగా మార్చగలిగారని, రాజధానికి ఒక రూపు కల్పించి పాలనా యంత్రాంగాన్ని గాడిలో పెట్టారని పెట్టుబడులకు మార్గం ఏర్పరచి పరిశ్రమలకు పెద్దపీట వేశారని కొనియాడారు.సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీలోకి గ్రామ సర్పంచి గణేష్ తో పాటు వేగిరెడ్డి కృష్ణ, కోటాని ఈశ్వరరావు, పత్తి లక్ష్మణ్, రెడ్డి కృష్ణం నాయుడు, రెడ్డి అప్పారావు, ఎస్. సత్యనారాయణ, చింతల శ్రీనివాస రావు, సూది పాండురంగారావు, పీ. రాము, రాజనాల రమేష్, దాసరి సురేష్, తంబాల శ్రీనివాస రావు, కేతిరెడ్డి వెంకీ, కేతిరెడ్డి ఆది, చార్లెస్, జీ. సాంబశివరావు, అరుగోల్ల జోజిబాబు, సింగిరెడ్డి చిన్నంనాయుడు, మిరియాల రామానాయుడు, సింహాచలం, బాలాజీ, కే. శ్రీనివాసరావు, రెడ్డి సత్యం, ఎం. వెంకటరమణ, కలపాల బాబూరావు, పులపాక జోజిబాబు, పల్ల పరదేశితో పాటు గ్రామానికి చెందిన 100 మంది యువకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిసి స్థానిక వైసీపీ నాయకులు పోలీసుల సహాయంతో బెదిరించినా లెక్కచేయకుండా యార్లగడ్డ వెంకట్రావుకు అండగా ఉంటూ ఆయనతో కలసి పనిచేయాలనే సంకల్పంతో తెదేపా పార్టీలో చేరిన నాయకులను, కార్యకర్తలను యార్లగడ్డ అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన గననవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, వేములపల్లి శ్రీనివాసరావు స్థానిక టి.డి.పి నాయకులు నక్కా నాగరాజు, సూదాపల్లి సూర్యనారాయణ, వెంకట రెడ్డి, చిటికెల జయలక్ష్మి, గుల్లపల్లి సందీప్, నిమ్మకూరి మహేష్, గుడ్డేటి శ్యామ్, కుందేటి చంద్రశేఖర్, మండాది రవీంద్ర, సర్నాల బాలాజీ, కొసరాజు సాయి, మేదేపల్లి రమ, కోనేరు సందీప్, బోడపాటి రవికుమార్, మండవ రమ్యకృష్ణ, పరచూరి నరేష్, వడ్డి నాగేశ్వరరావు, యనమదల సుధాకర్, చలసాని శ్రీనివాసరావు, వేగే కృష్ణారావు, కొమ్మర్తి సాయి మరియు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారంలోకి వస్తే లీటర్ పెట్రోల్ రూ.75.. ఎన్నికల ముందు భారీ ప్రకటన

ఎన్నికల హోరు పెరిగింది. దేశంలోని పెద్ద పార్టీలన్నీ మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా దక్షిణ భారతదేశంలో పర్యటించి తన స్థానాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నారు. మరోవైపు, దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్ర అధికార పార్టీ తన మేనిఫెస్టోలో అలాంటి ప్రకటనలు చేసింది. ఇది ఎవరినైనా ఆశ్చర్యపరుస్తుంది. డీఎంకే పార్టీ.ఎన్నికల హోరు పెరిగింది. దేశంలోని పెద్ద పార్టీలన్నీ మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా దక్షిణ భారతదేశంలో పర్యటించి తన స్థానాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నారు. మరోవైపు, దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్ర అధికార పార్టీ తన మేనిఫెస్టోలో అలాంటి ప్రకటనలు చేసింది. ఇది ఎవరినైనా ఆశ్చర్యపరుస్తుంది. డీఎంకే పార్టీ తన మ్యానిఫెస్టోలో పెట్రోల్, డీజిల్ ధరలపై పెద్ద ప్రకటన చేసింది. తమ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే, తమిళనాడులో పెట్రోల్, డీజిల్ ధరలు ఊహించనంతగా తగ్గుతాయని డీఎంకే తన మ్యానిఫెస్టోలో పేర్కొంది.డీఎంకే తన మ్యానిఫెస్టోలో పెట్రోల్ ధర రూ.75కి, డీజిల్ ధర రూ.65కి తగ్గించనున్నట్లు ప్రకటించింది. ఇది ఎవరికైనా షాక్ ఇచ్చే ప్రకటన. అంటే రాష్ట్రంలో లోక్‌సభ ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే పెట్రోల్ ధర లీటరుకు 25 రూపాయల కంటే ఎక్కువ తగ్గుతుంది. డీజిల్ ధరలో రూ.27 కంటే ఎక్కువ తగ్గింపు ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అతిపెద్ద మెట్రోల్లో ఒకటైన, తమిళనాడు రాజధాని చెన్నైలో పెట్రోల్ ధర లీటరుకు రూ.100.75 కాగా, డీజిల్ ధర రూ.92.34గా ఉంది.దాదాపు రెండేళ్ల తర్వాత దేశంలోని పెట్రోలియం కంపెనీలు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను రూ.2 తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఆ తర్వాత చెన్నై సహా దేశంలోని అన్ని మెట్రోల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి. అంతకుముందు, ఏప్రిల్ 2022లో పెట్రోలియం కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను మార్చాయి.